నమస్తే ఆంధ్ర.కాం
Voice of Telugu People



# సంగీత సాహిత్య అవధానంలో ఓలలాడిన 128 వ టాంటెక్స్ సాహిత్య వేదిక సదస్సు

March 20, 2018 0




ఉత్తర టెక్సస్ తెలుగు సంఘం (టాంటెక్స్) సాహిత్య వేదిక ఆధ్వర్యంలో “నెలనెలా తెలుగు వెన్నెల” సాహిత్య సదస్సు ఆదివారం మార్చి 18వ తేదీన సాహిత్యవేదిక సమన్వయకర్త శ్రీ వీర్నపు చినసత్యం  అధ్యక్షతన ఘనంగా నిర్వహించబడింది. ప్రవాసంలో నిరాటంకంగా 128 నెలలపాటు ఉత్తమ సాహితీవేత్తల నడుమ సాహిత్యసదస్సులు నిర్వహించటం ఈ సంస్థ విశేషం. డాలస్ లోని భాషాభిమానులు,సాహిత్యప్రియులు అధిక సంఖ్యలో ఈ సమావేశానికి విచ్చేసి సభను జయప్రదం చేసారు.

వీర్నపు చినసత్యం సభను ప్రారంభిస్తూ 128వ నెలనెలా తెలుగు వెన్నెల సదస్సుకి విచ్చేసిన సాహితీప్రియులకు విళంబి నామ ఉగాది

శుభాకాంక్షలతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో ముందుగా ముఖ్య అతిథితో పాటు పురప్రముఖులు, ఉత్తర టెక్సస్ తెలుగు సంఘం సభ్యులు, సాహితీ వేదిక సభ్యులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసారు. ప్రముఖ గాయని ఎమ్మెస్ సుబ్బలక్ష్మి గారు స్వరపరిచిన పాటను కుమారి ప్రభల ఆంజలి చక్కగా పాడారు.

కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ, శ్రీశ్రీ లాంటి మహాకవుల మాటల్లో నవ వసంత చరణాలు – ఉగాది కవితలను వేముల లెనిన్ గారు సభికులకు గుర్తు చేసారు. ప్రవాసంలో జరుగుతున్న నెల నెలా తెలుగు వెన్నెల కార్యక్రమం మీద మాడ దయాకర్ గారు స్వీయ కవితను చదివి వినిపించారు. మల్లవరపు అనంత్ గారు తన స్వీయకవితను కుచ్ కుచ్ హోతా హై సినిమాలో పాట బాణీలో పాడి అందరినీ ఆశ్చర్యంలో ముంచెత్తారు. మద్దుకూరి చంద్రహాస్ గారు ఉగాది పండగకి చెందిన బీభత్స రసం గురించి మాట్లాడారు. దాసరాజు రామారావు గారు తన స్వీయ కవితను చదివి వినిపించారు. డా.పెనుగొండ ఇస్మాయిల్ గారు తన స్వీయ కవిత ఉగాది ఉషస్సును చదివి వినిపించారు.

ఉత్తర్ టెక్సస్ తెలుగు సంఘంతో కలిసి వెన్నం మురళిగారు స్వరనిధి **website**ని, ఉత్తర్ టెక్సస్ తెలుగు సంఘం బోర్డు సభ్యులు కన్నెగంటి చంద్రశేఖర్ గారు స్వరనిధి Face Book Page ని , వీర్నపు చినసత్యం మరియు TANTEX పూర్వ అధ్యక్షులు కలిసి స్వర వీణాపాణిగారి **youtube** Page ను , డా.తోటకూర ప్రసాద్ గారు "**స్వర వీణాపాణి సంగీత ప్రయాణం**" పుస్తకాన్ని ఆవిష్కరించారు.

128వ నెలనెలా తెలుగు వెన్నెల సదస్సుకి ముఖ్య అతిథిగా విచ్చేసిన స్వరనిధి వీణాపాణి గారి డా.తోటకూర ప్రసాద్ గారు సభకు పరిచయం చేసి , వేదిక మీదకు ఆహ్వానించారు. విళంబి నామ సంవత్సర శుభాకాంక్షలను అందరికీ తెలుపుతూ స్వర వీణాపాణి గారు "సప్తస్వర అవధానం" ప్రక్రియను అమెరికాలో తొలిసారిగా "సంగీత సాహిత్య అవధానం" నిర్వహించారు. అవధాన ప్రక్రియలో సాహిత్య పృచ్ఛకులుగా శ్రీ వేముల లెనిన్,రాయవరం విజయ భాస్కర్,మద్దుకూరి విజయ చంద్రహస్,మల్లవరపు అనంత్,జలసూత్రం చంద్ర,మాడ దయాకర్,

డా. ఊరిమిండి నరసింహా రెడ్డి మరియు సంగీత పృచ్ఛకులుగా శ్రీమతి. విశాల అవధానం,అపర్ణ వెలమూరి,శంతా పులిగండ్ల,సేతు మాధవి నూకాల,ఉమ ప్రభల, చి. ప్రభల అంజలి, చి. కలవగుంట కీర్తన పాల్గొన్నారు. స్వర వీణాపాణి గారికి శ్రీ ఇయ్యున్ని శ్రీనివాస్ అద్భుతమైన తబలా వాయిద్య సహకరం అందించారు. డా. పుదుర్ జగదీస్వరన్ సాహిత్య విభాగానికి, డా. కలవగుంట సుధ సంగీత విభాగానికి సంధాన కర్తలుగా వ్యవహరించి అందరి మన్ననలు పొందారు.

ముఖ్య అతిథిని ఉత్తర టెక్సస్ తెలుగు సంఘం సాహిత్యవేదిక బృందం సభ్యులు , సమన్వయకర్త వీర్నపు చినసత్యం గారు , పాలక మండలి అధిపతి కన్నెగంటి చంద్రశేఖర్ గారు (టాంటెక్స్) శాలువాతో, జ్ఞాపిక తో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉత్తర టెక్సస్ తెలుగు సంఘం (టాంటెక్స్) కార్యవర్గ మరియు పాలకమండలి బృందం, ఉప్పలపాటి కృష్ణారెడ్డి, డా.ఊరిమిండి నరసింహారెడ్డి, కాకర్ల విజయ్, డా.తోటకూర ప్రసాద్ , వెన్నం మురళి , పుట్లూర్ రమణ, సుబ్బు దామిరెడ్డి, పల్లవి తోటకూర, సతీష్ బండారు, వెంకట్ బొమ్మా, అశోక్ భీమనపల్లి, స్వర్ణ అట్లూరి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఉత్తర టెక్సస్ తెలుగు సంఘం (టాంటెక్స్) అధ్యక్షులు శీలం క్రిష్ణవేణి స్వరనిధి వీణాపాణి గారిని టాంటెక్స్ సాహిత్య వేదిక కార్యక్రమానికి తీసుకురావడానికి సహకరించిన డా.తోటకూర ప్రసాద్, వెన్నం మురళి కి ధన్యవాదలు తెలియజేశారు

సమన్వయకర్త వీర్నపు చినసత్యం సాహిత్యం మీద ప్రేమ, మాతృ భాష మీద మమకారంతో విచ్చేసిన భాషాభి మానులకు, సాహితీ ప్రియులకు కృతజ్ఞతలు తెలిపారు. సభకు ఉగాది పచ్చడి, తినుబండారాలను తీసుకువచ్చిన సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ప్రత్యేక ప్రసార మాధ్యమాలైన టీవీ 5, మన టీ.వి, టీవీ9,టి.ఎన్.ఐ, ఏక్ నజర్ లకు కృతజ్ఞతాపూర్వక అభివందనములు తెలియజేసారు.